నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

నోయిడాలో వివిధ పోస్టులు

నోయిడా, బ్రాడ్‌కాస్ట్ ఇంజినీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ - ఒప్పంద ప్రాతిపదికన 54 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ▲ మెడికల్ ఆఫీసర్: 04
- ▲ ఫార్మసిస్ట్: 02
- ▲ వార్డ్ అటెండెంట్: 02
- ▲ పంచకర్మ టెక్నీషియన్: 10
- ▲ స్టాఫ్ నర్స్: 10
- ▲ పంచకర్మ అటెండెంట్: 07
- ▲ ల్యాబ్ అటెండెంట్: 06
- ▲ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్: 1
- ▲ ఓటీ టెక్నీషియన్: 1
- ▲ గార్డెన్ సూపర్‌వైజర్: 02
- ▲ మ్యూజియం కీపర్: 02
- ▲ ఐటీ అసిస్టెంట్: 02
- ▲ అసిస్టెంట్ లైబ్రరీ ఆఫీసర్: 1
- ▲ రిసెప్షనిస్ట్: 02
- ▲ హెల్ప్ డెస్క్ రిసెప్షనిస్ట్: 02

అర్హత: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, బీఫార్మసీ, డిప్లొమా, ఇంటర్, బీఎస్సీ నర్సింగ్, పదోతరగతి, డిగ్రీ, పీజీ, ఎమ్‌ఎల్‌ఐబీ, బీఈ, బీటెక్‌తో పాటు పని అనుభవం.
దరఖాస్తుకు చివరి తేదీ: 09-04-2024
వెబ్‌సైట్: www.becil.com/vacancies

నిఫ్ట్- రాయ్‌బరేలిలో అసిస్టెంట్‌లు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) - రాయ్‌బరేలి ఒప్పంద ప్రాతిపదికన 38 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

1. మెషిన్ మెకానిక్
2. అసిస్టెంట్ (అడ్మిన్)
3. అసిస్టెంట్ వార్డెన్- (యువతులకు)
4. నర్స్
5. జూనియర్ అసిస్టెంట్
6. లైబ్రరీ అసిస్టెంట్
7. ల్యాబ్ అసిస్టెంట్
8. స్టెనోగ్రాఫర్

అర్హతలు: పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో పదోతరగతి, డిప్లొమా, ఐటీఐ, ఇంటర్, డిగ్రీ, పీజీలతో పాటు పని అనుభవం.
వయసు: 27 సంవత్సరాలు మించరాదు.
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ లేదా కాంపిటెన్సీ టెస్ట్ ఆధారంగా.
దరఖాస్తుకు చివరి తేదీ: 25-05-2024
వెబ్‌సైట్: www.nift.ac.in/raebareli/careers

ప్రవేశాలు

సీఐటీడీలో డిప్లొమా కోర్సులు

హైదరాబాద్ బాలానగర్‌లోని ఎంఎస్‌ఎంఈ టూల్ రూం- సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (సీఐటీడీ), 2024-25 విద్యా సంవత్సరానికి డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. కోర్సు.. సీట్ల వివరాలు-

1. డిప్లొమా ఇన్ టూల్, డై అండ్ మౌల్డ్ మేకింగ్ (డీటీడీఎం): 60
2. డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (డీఈసీఈ): 60
3. డిప్లొమా ఇన్ ఆటోమేషన్ అండ్ రోబోటిక్స్ ఇంజినీరింగ్ (డీఏఆర్ఈ): 60
4. డిప్లొమా ఇన్ ప్రొడక్షన్ ఇంజినీరింగ్ (డీపీఈ): 60

వ్యవధి: డీటీడీఎం కోర్సుకు నాలుగేళ్లు, మిగిలిన కోర్సులకు మూడేళ్లు.
అర్హత: 10వ తరగతి.
వయసు: 20-05-2024 నాటికి 15 నుంచి 19 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ/ ఎస్టీలకు అయిదేళ్ల వరకు సడలింపు ఉంటుంది.
సీటు కేటాయింపు: జాతీయ స్థాయి ప్రవేశ పరీక్ష ద్వారా.
దరఖాస్తు ఫీజు: జనరల్ కేటగిరీకి రూ.800; ఎస్సీ/ ఎస్టీలకు రూ.400.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ /ఆన్‌లైన్ ద్వారా.
దరఖాస్తుకు చివరి తేదీ: 20-05-2024.
ప్రవేశ పరీక్ష తేదీ: 26-05-2024.
ప్రవేశ పరీక్ష కేంద్రం: హైదరాబాద్.
వెబ్‌సైట్: www.citdindia.org/diploma-admissions-2024.php

అప్రెంటిస్

మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో..

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడలోని భారత ప్రభుత్వ సంస్థ- నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఎండీసీ), బైలడిలా ఐరన్ ఓర్ మైన్, కిరందుల్ కాంప్లెక్స్.. కింది విభాగాల్లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.

- ◆ ట్రేడ్ అప్రెంటిస్: 147
- ◆ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్: 37
- ◆ టెక్నీషియన్ అప్రెంటిస్: 09

మొత్తం ఖాళీలు: 193.
విభాగాలు: ఎలక్ట్రీషియన్, మెషినిస్ట్, ఫిట్టర్, వెల్డర్, మెకానిక్ డీజిల్, కెమికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరింగ్.
అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ.
ఇంటర్వ్యూ తేదీలు: ఏప్రిల్ 15, 16, 18, 19, 20, 21, 22, 25, 26.
వేదిక: బైలా క్లబ్ అండ్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్, బీఐఓఎం, కిరందుల్ కాంప్లెక్స్, కిరందుల్, దంతెవాడ, ఛత్తీస్‌గఢ్.
వెబ్‌సైట్: https://www.nmdc.co.in/careers

ప్రతినెలా స్టైపెండ్‌తో పరిశోధన కోర్సులు!

ఇంటర్‌తో అవకాశం

పరిశోధనలే ప్రగతికి సోపానం. చిన్న తరగతుల నుంచే విద్యార్థులను ఆ దిశగా సంసిద్ధులను చేయడానికి ప్రత్యేక సంస్థలు కోర్సులు అందిస్తున్నాయి. ఇలా ఏర్పడినవాటిలో.. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ (ఐఐఎస్ఈఆర్)లు ముఖ్యమైనవి. పరిశోధనలతో కూడిన ఉన్నత విద్య దిశగా అడుగులేయాలని ఆశిస్తోన్న ఇంటర్ విద్యార్థులు ఈ సంస్థలు అందించే కోర్సుల్లో చేరడానికి ప్రాధాన్యం ఇవ్వవచ్చు. వీటిలో సీటు పొందినవారు ప్రతి నెలా స్టైపెండ్ అందుకోవచ్చు.

కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో తిరుపతి, బరంపురం, భోపాల్, కోల్‌కతా, మొహాలీ, పుణె, తిరువనంతపురంలో ఐఐఎస్ఈఆర్‌లు నెలకొల్పారు. నాణ్యమైన బోధన, అత్యాధునిక ల్యాబ్‌లు, లైబ్రరీ, వసతి సౌకర్యాలు ఈ సంస్థల్లో పొందవచ్చు. ఇక్కడ ఐదేళ్ల వ్యవధి ఉండే బీఎస్-ఎంఎస్ కోర్సుల్లో చేరినవారికి మొదటి రెండేళ్లు సైన్స్‌లో ప్రాథమికాంశాలు బోధిస్తారు. మూడు, నాలుగు సంవత్సరాల్లో ఎంచుకున్న స్పెషలైజేషన్‌పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తారు. ఐదో సంవత్సరం ఆర్‌అండ్‌డి సంస్థలు, సైన్స్ అంశాలతో ముడిపడిఉన్న పరిశ్రమలను సందర్శిస్తారు. విద్యార్థి ఏ కోర్సులో చేరినప్పటికీ మొదటి రెండేళ్లు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీలతోపాటు కొన్ని హ్యూమానిటీస్ కోర్సులు, ఆర్ట్, ఎర్త్‌సైన్స్‌లు అభ్యసిస్తారు. కోర్సు మొత్తం పది సెమిస్టర్లు.

ఇవీ కోర్సులు

బీఎస్–ఎంఎస్

బయలాజికల్ సైన్సెస్, కెమికల్ సైన్సెస్, ఎర్త్ అండ్ క్లైమేట్ సైన్సెస్ / ఎర్త్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, జియలాజికల్ సైన్సెస్, మ్యాథమెటికల్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్.

బీఎస్ (భోపాల్‌లోనే)

ఇంజినీరింగ్ సైన్సెస్ (కెమికల్ ఇంజినీరింగ్, డేటా సైన్స్ అండ్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అండ్ కంప్యూటర్ సైన్స్), ఎకనామిక్స్ సైన్సెస్.
వ్యవధి నాలుగేళ్లు. బీఎస్ కోర్సులకు ఎంపీసీ విద్యార్థులే అర్హులు. ఎకనామిక్స్ కోర్సులో చేరినవారు బీఎస్ తర్వాత మరో ఏడాది చదువు పూర్తిచేసుకుంటే ఎంఎస్ డిగ్రీని ప్రదానం చేస్తారు.

బీఎస్–ఎంఎస్: ఐఐఎస్ఈఆర్: బరంపురం- 180, భోపాల్- 255, కోల్‌కతా- 250, మొహాలీ- 250, పుణె- 288, తిరుపతి- 275, తిరువనంతపురం- 320 సీట్లు ఉన్నాయి.
బీఎస్: ఇంజినీరింగ్ సైన్సెస్‌లో 84, ఎకనామిక్ సైన్సెస్‌లో 31.
ఏడు సంస్థల్లోనూ 1933 సీట్లను ఐఐఎస్ఈఆర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (ఐఏటీ) స్కోరుతో భర్తీ చేస్తారు.

ఐఏటీ ఇలా..

ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ ఒక్కో సబ్జెక్టులో 15 చొప్పున 60 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 3 గంటలు. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి. ప్రతి సరైన జవాబుకూ 4 మార్కులు. తప్పు సమాధానానికి ఒక మార్కు తగ్గిస్తారు. మొత్తం 240 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. ప్రశ్నలన్నీ ఇంగ్లిష్/ హిందీ మాధ్యమాల్లో అడుగుతారు.

గత ఏడాది వరకు కిశోర్ వైజ్ఞానిక్ ప్రోత్సాహన్ యోజనకు ఎంపికైనవారు, జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ చూపినవారితో 25 శాతం సీట్లు భర్తీ చేసేవారు. మిగతా సీట్లను ఆప్టిట్యూడ్ టెస్టు ఆధారంగా నింపేవారు. ఈ ఏడాది నుంచి అన్ని సీట్లూ ఆప్టిట్యూడ్ పరీక్షలో ప్రతిభతోనే భర్తీ చేస్తారు.

సన్నద్ధత

- ◗ సిలబస్ వివరాలు వెబ్‌సైట్‌లో ఉన్నాయి. వాటిని గమనించాలి.
- ◗ ప్రశ్నలన్నీ ఇంటర్మీడియట్ సిలబస్ నుంచే వస్తాయి. అందువల్ల వాటిని శ్రద్ధగా చదవాలి. ముందుగా ప్రాథమికాంశాలపై పట్టు పెంచుకోవాలి.
- ◗ సిలబస్ ప్రకారం పాఠ్యాంశాలు బాగా చదివిన తర్వాత, ఐఐఎస్ఈఆర్ పాత ప్రశ్నపత్రాలు అధ్యయనం చేయాలి. 2017 నుంచి 2023 వరకు వెబ్‌సైట్‌లో ఉంచారు. ఎక్కువ ప్రశ్నలు వస్తోన్న చాప్టర్లకు అధిక ప్రాధాన్యమివ్వాలి. అలాగే ఏ తరహా ప్రశ్నలు వస్తున్నాయో గమనించి సన్నద్ధతను అందుకు అనుగుణంగా మలచుకోవాలి.
- ◗ ఈఏపీసెట్, జేఈఈ మెయిన్స్, బిట్‌శాట్... తదితర ప్రశ్నపత్రాల అధ్యయనమూ ఉపయోగపడుతుంది.
- ◗ పరీక్షకు ముందు వీలైనన్ని మాక్ టెస్టులు రాయాలి. ఫలితాలు విశ్లేషించుకుని, వెనుకబడిన అంశాలపై శ్రద్ధ పెట్టాలి.
- ◗ రుణాత్మక మార్కులు ఉన్నాయి. అందువల్ల తెలియనివాటిని వదిలేయాలి.
- ◗ ఐఐఎస్ఈఆర్ వెబ్‌సైట్‌లో మాక్ టెస్టు అందుబాటులో ఉంచారు. సన్నద్ధత పూర్తయిన తర్వాత దాన్ని రాసి, జవాబులు సమీక్షించుకోవాలి.

ముఖ్య సమాచారం

అర్హత: ఎంపీసీ లేదా బైపీసీ గ్రూపుతో 2022/ 2023లో 60 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 55) శాతం మార్కులతో ఇంటర్ పూర్తిచేసుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఏడాది ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసినవారూ అర్హులే.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మే 13.
దరఖాస్తు ఫీజు: రూ.2000. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.1000
ఆప్టిట్యూడ్ పరీక్ష: జూన్ 9న.
వెబ్‌సైట్: www.iiseradmission.in/



ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్సీ), బెంగళూరు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గడించింది. ఉన్నత ప్రమాణాలకు ఈ సంస్థ చిరునామాగా నిలుస్తోంది. అత్యున్నత నిపుణులు, శాస్త్రవేత్తలతో బోధన, అధునాతన ప్రయోగశాలలు, గ్రంథాలయాలు ఐఐఎస్సీ సొంతం. ఇక్కడ నాలుగేళ్ల బీఎస్సీ రిసెర్చ్ కోర్సు పూర్తిచేసుకున్నవారు ప్రపంచస్థాయిలో పేరున్న సంస్థల్లో అవకాశాలను సొంతం చేసుకోవచ్చు. ఐఐఎస్సీలోనే మరో ఏడాది చదువు పూర్తిచేసుకుని ఎమ్మెస్సీ డిగ్రీ పొందవచ్చు. ఆ తర్వాత పీహెచ్‌డీ దిశగా అడుగులేయవచ్చు. ఈ సంస్థ అందిస్తోన్న బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (రిసెర్చ్) కోర్సుల్లోకి జాతీయస్థాయిలో నిర్వహించే మేటి పరీక్షల్లో ప్రతిభ చూపినవారికి అవకాశం దక్కుతుంది.

కోర్సు స్వరూపం

బీఎస్సీ రిసెర్చ్ కోర్సు వ్యవధి నాలుగేళ్లు. మొత్తం ఎనిమిది సెమిస్టర్లు ఉంటాయి. మొదటి మూడు అందరికీ ఉమ్మడిగా కొనసాగుతాయి. ఆ తర్వాత మూడు సెమిస్టర్లలో స్పెషలైజేషన్‌లో అధ్యయనం ఉంటుంది. నాలుగో సంవత్సరం పరిశోధన దిశగా ఫ్యాకల్టీ పర్యవేక్షణలో ప్రాజెక్టులో లీనమవుతారు. కోర్సులో చేరినవాళ్లు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయాలజీ, మెటీరియల్స్, ఎర్త్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ వీటిలో ఏ సబ్జెక్టునైనా స్పెషలైజేషన్‌గా తీసుకోవచ్చు. అలాగే ఆసక్తి ప్రకారం కాంబినేషన్ కోర్సులు ఎంచుకోవచ్చు. అయితే విద్యార్థి అభిరుచితోపాటు మొదటి మూడు సెమిస్టర్లలో చూపిన ప్రతిభ ప్రాతిపదికన స్పెషలైజేషన్ కేటాయిస్తారు. నాలుగు కోర్సులను మేజర్, మైనర్ డిసిప్లిన్లుగా ఎంచుకోవాలి. ఇంజినీరింగ్ నుంచి ఒక ఎలెక్టివ్ కోర్సు, హ్యూమానిటీస్‌లో ఒక సెమినార్ కోర్సు తీసుకోవడం తప్పనిసరి. కోర్సు పూర్తయిన తర్వాత డిగ్రీలను అభ్యర్థులు తీసుకున్న మేజర్ డిసిప్లిన్ పేరుతో ప్రదానం చేస్తారు. కోర్సులోకి మొత్తం 111 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు. మహిళలకు 10 శాతం సూపర్ న్యూమరరీ కోటా సీట్లు ఉంటాయి. తక్కువ ధరకు వసతి, భోజన సౌకర్యాలు కల్పిస్తారు. ట్యూషన్ ఫీజు కూడా నామమాత్రమే. ఎస్సీ, ఎస్టీలు చెల్లించనవసరం లేదు. మిగిలినవారికి ఏడాదికి రూ.పదివేలు. అలాగే స్కాలర్‌షిప్పులూ అందిస్తారు.

అర్హత: ఎంపీసీ గ్రూపుతో 2023లో ఇంటర్ పూర్తిచేసినవాళ్లు, 2024లో ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసినవారు అర్హులు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్‌లు తప్పనిసరిగా చదివుండాలి. ప్రథమ శ్రేణి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఎస్సీ, ఎస్టీలు పాసైతే సరిపోతుంది.

ఎంపిక: పరీక్షలేమీ నిర్వహించరు. కేవీపీవై, జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్‌డ్, నీట్ యూజీ- వీటిలో ఎందులోనైనా చూపిన ప్రతిభ ద్వారా సీట్లు కేటాయిస్తారు. గత ఏడాది నుంచి ఐఐఎస్ఈఆర్ ఆప్టిట్యూడ్ టెస్టుతోనూ అవకాశం కల్పిస్తున్నారు. అభ్యర్థులు వీటిలో ఏదైనా స్కోరుతో ఐఐఎస్సీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఫలితాలు వెలువడనివాళ్లు హాల్‌టికెట్ వివరాలు అందిస్తే సరిపోతుంది. జేఈఈ మెయిన్ లేదా అడ్వాన్స్‌డ్ లేదా నీట్ యూజీ లేదా ఐఐఎస్ఈఆర్‌లో జనరల్ అభ్యర్థులైతే 60 శాతం, ఓబీసీ నాన్ క్రీమీ లేయర్, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలైతే 54 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు 30 శాతం మార్కులు సాధించాలి. ఇలా కనీస మార్కులు సాధించిన అభ్యర్థుల జాబితా నుంచి మెరిట్, రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: మే 7.
దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ, ఈబీసీలకు రూ.500; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.250.
వెబ్‌సైట్: https://bs-ug.iisc.ac.in/

వృత్తి విద్యా శిక్షణ ఉంటే కొలువులు ఇవిగో!

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు వివిధ శాఖలు/ విభాగాలు/ స్థానిక సంస్థల్లో 414 ఆగ్జిలరీ నర్సు, ఫార్మసిస్ట్, అసిస్టెంట్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, ల్యాబ్‌టెక్నీషియన్, స్టోర్ సూపర్‌వైజర్ మొదలైన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. రాత పరీక్ష ద్వారా ఎంపిక చేస్తారు.

ప్రకటించిన పోస్టుల్లో ఆగ్జిలరీ నర్సు/ మిడ్‌వైఫ్, ఫార్మసిస్ట్ (డిస్పెన్సర్), ల్యాబ్ టెక్నీషియన్ (గ్రూప్-3), అసిస్టెంట్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఖాళీలు ఎక్కువున్నాయి. దరఖాస్తు చేసుకోవడానికి ఫీజు రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్, మహిళా అభ్యర్థులకు ఫీజు లేదు.

ఏయే ఉద్యోగాలు?

డ్రైవర్ (డ్రగ్స్ కంట్రోల్), స్టాఫ్ కార్ డ్రైవర్ (లా, జస్టిస్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్), స్టాఫ్ కార్ డ్రైవర్ (లోకాయుక్త), స్టాఫ్ కార్ డ్రైవర్ (డైరెక్టరేట్ ఆఫ్ విజిలెన్స్), స్టాఫ్ కార్ డ్రైవర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్), డ్రైవర్ (ఎల్ఎంవీ), స్టాఫ్ కార్ డ్రైవర్ (దిల్లీ జైల్స్), ల్యాబ్ టెక్నీషియన్ (గ్రూప్-3) కార్డియాలజీ మొదలైనవి), ల్యాబ్ టెక్నీషియన్ (గ్రూప్-4) (బయోకెమిస్ట్రీ మొదలైనవి), ల్యాబొరేటరీ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ఆగ్జిలరీ నర్సు/ మిడ్‌వైఫ్ (మున్సిపల్ కార్పొరేషన్), ఆగ్జిలరీ నర్సు/మిడ్‌వైఫ్ (మున్సిపల్ కౌన్సిల్), డ్రాఫ్ట్స్ మన్ గ్రేడ్-3 (సివిల్), స్టోర్‌కీపర్, స్టోర్ సూపర్‌వైజర్, ఫార్మసిస్ట్ (అగ్రి మార్కెటింగ్), జూనియర్ ఫార్మసిస్ట్, అసిస్టెంట్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలు ఉన్నాయి.

ఎవరు అర్హులు?

1. ఆగ్జిలరీ నర్సు/ మిడ్‌వైఫ్–152: పది ఉత్తీర్ణత సాధించాలి. ఆగ్జిలరీ నర్స్/ మిడ్‌వైఫ్ డిప్లొమా పూర్తిచేసి, నర్సింగ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో నమోదైవుండాలి. హిందీ తెలిసి, గవర్నమెంట్/ సెమీ-గవర్నమెంట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్, వెల్ఫేర్ సెంటర్లలో పనిచేసినవారికి ప్రాధాన్యమిస్తారు. వయసు 18-27 సంవత్సరాల మధ్య ఉండాలి.

2. ఫార్మసిస్ట్ (డిస్పెన్సర్)–110: పదో తరగతి ఉత్తీర్ణులవ్వాలి. ఫార్మసీ కౌన్సిల్‌లో ఫార్మసిస్ట్/ డిస్పెన్సర్‌గా నమోదైవుండాలి. హిందీ అర్థంచేసుకుని, పనిచేయగల నైపుణ్యం ఉండాలి. రెండేళ్లు ఫార్మసిస్ట్‌గా పనిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. గరిష్ఠ వయసు 27 సంవత్సరాలు.

3. ల్యాబ్ టెక్నీషియన్–54: పది/ తత్సమాన పరీక్ష పాసవ్వాలి. ఎంఎల్‌టీ డిప్లొమా పూర్తిచేసి ఏడాది అనుభవం ఉండాలి. లేదా సైన్స్ డిగ్రీ చదవాలి. వయసు 18-27 సంవత్సరాల మధ్య ఉండాలి.

4. అసిస్టెంట్ శానిటరీ ఇన్‌స్పెక్టర్–32: పది/ తత్సమాన పరీక్ష పాసై, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డిప్లొమా పూర్తిచేయాలి. కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసినవారికి ప్రాధాన్యం. వయసు 18-32 సంవత్సరాల మధ్య ఉండాలి.

పరీక్ష ఎలా ఉంటుంది?

ల్యాబ్ టెక్నీషియన్, ఆగ్జిలరీ నర్సు మిడ్‌వైఫ్, అసిస్టెంట్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఫార్మసిస్ట్ పోస్టులకు: రాత పరీక్ష మల్టిపుల్ ఛాయిస్ విధానంలో ఉంటుంది. 200 ప్రశ్నలకు 200 మార్కులు. ప్రశ్నకు ఒక మార్కు చొప్పున కేటాయిస్తారు. ప్రతి తప్పు సమాధానానికీ పావు మార్కు తగ్గిస్తారు.

ప్రశ్నపత్రంలో ఐదు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌కు 40 మార్కులు. 1. జనరల్ అవేర్‌నెస్ 2. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ ఎబిలిటీ 3. అరిథ్‌మెటికల్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ 4. టెస్ట్ ఆఫ్ హిందీ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ 5. టెస్ట్ ఆఫ్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ ఉంటాయి. పరీక్ష వ్యవధి రెండు గంటలు.

స్టోర్‌కీపర్, డ్రాఫ్ట్‌మెన్ గ్రేడ్–2 (సివిల్), స్టాఫ్ డ్రైవర్, స్టోర్ సూపర్‌వైజర్ పోస్టులకు: రాత పరీక్ష మల్టిపుల్ ఛాయిస్ విధానంలో ఉంటుంది. సెక్షన్-ఎలో 1. జనరల్ అవేర్‌నెస్ 2. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ ఎబిలిటీ 3. అరిథ్‌మెటికల్ అండ్ న్యూమరికల్ ఎబిలిటీ 4. టెస్ట్ ఆఫ్ హిందీ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ 5. టెస్ట్ ఆఫ్ ఇంగ్లిష్ అండ్ కాంప్రహెన్షన్ ఉంటాయి. ప్రతి విభాగానికీ 20 మార్కుల చొప్పున మొత్తం 100 మార్కులు. సెక్షన్-బిలో 100 ప్రశ్నలకు 100 మార్కులు. విద్యార్హతలకు సంబంధించిన సబ్జెక్టుల నుంచి ఇస్తారు. సెక్షన్-ఎ, బిల్లో సాధించిన మార్కుల ఆధారంగా తుది జాబితాను తయారుచేస్తారు. అవసరమైన ఉద్యోగాలకు స్కిల్/ ఎండ్యూరెన్స్/ డ్రైవింగ్ టెస్టులు నిర్వహిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 19.04.2024
వెబ్‌సైట్: https://dsssbonline.nic.in/

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

బిజినెస్ డెవలప్‌మెంట్

సంస్థ: యాక్సెన్‌ఫ్లెయిర్ ఐటీ సొల్యూషన్స్
నైపుణ్యాలు: బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
☛ internshala.com/i/dad4a0

సికింద్రాబాద్, హైదరాబాద్‌ల్లో

స్కాలర్‌షిప్ ఔట్‌రీచ్ ఆఫీసర్

సంస్థ: వియ్‌మేక్‌స్కాలర్స్
నైపుణ్యాలు: స్కాలర్‌షిప్ ఔట్‌రీచ్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 15
☛ internshala.com/i/69a4e2

ఆపరేషన్స్

సంస్థ: హంగ్రీ పిక్‌నిక్
నైపుణ్యాలు: ఆపరేషన్స్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 15
☛ internshala.com/i/653737

టెలికాలింగ్

సంస్థ: సిద్ధి వినాయక క్రియేటివ్ ల్యాబ్స్
నైపుణ్యాలు: సీఆర్ఎం, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్, హిందీ, తెలుగు మాట్లాడటం, ఇంటర్‌పర్సనల్ స్కిల్స్, మార్కెటింగ్, సేల్స్, సేల్స్ పిచ్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 15
☛ internshala.com/i/a8290a

ఎడ్యుకేషన్ ఔట్‌రీచ్

సంస్థ: ఫ్యూచర్ స్కిల్స్
నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్
స్టైపెండ్: నెలకు రూ.3,000-5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 17
☛ internshala.com/i/830ef3

సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: యాడ్స్‌గోట్
నైపుణ్యాలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సోషల్ మీడియా మార్కెటింగ్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్,
స్టైపెండ్: నెలకు రూ.10,000-12,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 17
☛ internshala.com/i/b11f7e

పీహెచ్‌డీ చేయాలంటే..?

Q&A

పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఏ పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ చేస్తున్నా. తర్వాత నెట్, జేఆర్ఎఫ్ సాధిస్తే స్టేట్ యూనివర్సిటీల్లో పీహెచ్‌డీ చేయవచ్చా? ఈ పరీక్షల్లో పాసవకపోతే ఏం చేయాలి? – వినయ్ చెవ్వ

■ చాలా కాలంగా ఒక్కో యూనివర్సిటీ ఒక్కో పద్ధతిని అవలంబిస్తూ పీహెచ్‌డీ ప్రవేశాలు చేపడుతున్నాయి. చాలా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, జాతీయస్థాయిలో ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, ప్రతిభ కనపర్చినవారికి ఇంటర్వ్యూల ద్వారా ప్రవేశాలు కల్పిస్తున్నాయి. పలు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, జాతీయ పరిశోధన సంస్థలు యూజీసీ/ సీఎస్ఐఆర్ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్ పొందిన విద్యార్థులకు నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించి, అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయి. నెట్ (నేషనల్ ఎలిజిబిలిటి టెస్ట్)లో ఉత్తీర్ణత పొందినవారికి కూడా చాలా యూనివర్సిటీలు రాతపరీక్ష నుంచి మినహాయింపు ఇస్తున్నాయి. యూజీసీ నిబంధనల ప్రకారం ఎంఫిల్ పూర్తి చేసినవారికి కూడా రాత పరీక్ష నుంచి మినహాయింపు ఉంది. అలాగే గేట్ (గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్)లో మంచి పర్సంటైల్ పొందినా, రాత పరీక్ష నుంచి మినహాయింపు ఉంది. రాష్ట్ర స్థాయి యూనివర్సిటీల్లో పైన చెప్పినవాటికి అదనంగా స్టేట్ ఎలిజిబిలిటి టెస్ట్ (సెట్)లో అర్హత పొందినవారు ఇంటర్వ్యూ ద్వారా పీహెచ్‌డీలో నేరుగా ప్రవేశం పొందే అవకాశం ఉంది. నెట్/ సెట్‌లో ఉత్తీర్ణత పొందలేకపోతే, రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఆర్‌సెట్ (రిసెర్చ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్)లో మెరుగైన ర్యాంకు పొంది, ఇంటర్వ్యూ ద్వారా రాష్ట్ర యూనివర్సిటీల్లో పీహెచ్‌డీ ప్రవేశం పొందవచ్చు.

వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని గత నెలలో యూజీసీ పీహెచ్‌డీ ప్రవేశాల్లో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చింది. దేశవ్యాప్తంగా పీహెచ్‌డీ ప్రవేశాలకు నెట్ పరీక్షను ప్రాతిపదికగా తీసుకొమ్మని సూచించింది. ఇక నుంచి యూజీసీ/ సీఎస్ఐఆర్ నెట్‌లో ఉత్తీర్ణత పొందినవారిని పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా మూడు విభాగాలు చేస్తారు. మొదటిది- నెట్- జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌షిప్. రెండోది- అసిస్టెంట్ ప్రొఫెసర్‌షిప్. మూడోది- ప్రత్యేకంగా పీహెచ్‌డీ ప్రవేశాల కోసం మాత్రమే నిర్దేశించారు. ఈ మూడు విభాగాల్లో దేనిలో ఉత్తీర్ణత సాధించినా ఇంటర్వ్యూ ద్వారా నేరుగా పీహెచ్‌డీలో ప్రవేశం పొందవచ్చు. ఈ సూచన పూర్తిస్థాయిలో అమలవ్వడానికి కొంత సమయం పట్టవచ్చు. ఈలోపు మీరు జేఆర్ఎఫ్/ నెట్/ సెట్/ ఆర్‌సెట్‌లలో ఉత్తీర్ణత సాధించి స్టేట్ యూనివర్సిటీల్లో పీహెచ్‌డీ ప్రవేశానికి ప్రయత్నించవచ్చు.

ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోతే భవిష్యత్తులో పీహెచ్‌డీ ప్రవేశం కష్టం కావచ్చు. ఈ నిబంధనలు అమల్లోకి రాకముందే ఏదైనా స్టేట్ యూనివర్సిటీలో ఆర్‌సెట్ ద్వారా పీహెచ్‌డీ ప్రవేశం పొందే ప్రయత్నం చేయండి. పీహెచ్‌డీ ప్రవేశం పొందలేకపోతే కేంద్ర, రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్ పోటీ పరీక్షల్లో, ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాలకోసం ప్రయత్నించండి. జూనియర్ కళాశాలల్లో అధ్యాపక ఉద్యోగాలకు పీహెచ్‌డీ/ నెట్/సెట్ అవసరం లేదు కాబట్టి వాటికి పోటీపడొచ్చు.



– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా:
చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512
edc@eenadu.in